ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 244

సోమవారం 10 మార్చి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## భారత్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ




07

# యాదగిరిగుట్ట రథోత్సవంలో భక్తుల ఆనంద హేళి...!!

- వైభవంగా దివ్యవిమాన రథోత్సవం
- ప్రధానాలయం చుట్టూ దివ్యరథంలో ఊరేగిన లక్ష్మీనారసింహుడు
- భజనలు, కోలాట నృత్యాల నడుమ నేత్రపర్వంగా రథోత్సవం
- మహాపూర్ణాహుతిలో పాల్గొననున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- తొమ్మిదో రోజుకు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు
- నేడు పూర్ణాహుతి, చక్రతీర్థం నిర్వహించనున్న అర్చకులు



యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల్లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య విమాన రథోత్సవం

**"కళ్యాణ నరహరి కదలి వచ్చేవేళ.. ఎదురులేని దొరను ఎదురేగి పిలిచేము... అంటూ కళ్యాణమూర్తులు రథంలో తరలివస్తుండగా భక్తులు గోవిందా... గోవిందా అని తన్మయత్వంతో స్తుతిస్తుండగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య విమాన రథోత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండువుగా నిర్వహించారు....**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి ప్రధానాలయ మాడవీధుల్లో నిర్వహించిన 'దివ్యవిమాన రథోత్సవం' సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం శ్రీమహావిష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై విహరించిన లక్ష్మీసమేత నారసింహుడు.. సాయంత్రం దివ్యరథంలో ఆసీనుడై భక్తులను కనువిందు చేశారు. సాయంత్రం ఆలయంలో నిత్య ఆరాధనలు ముగిసిన అనంతరం రాత్రి 9 గంటల నుండి స్వామివారి దివ్యవిమాన రథోత్సవాన్ని ఆలయ అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు.



యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రథోత్సవాన్ని లాగుతున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు దంపతులు, అడిషనల్ కలెక్టర్ గుట్ట ఆలయ ఈవో ఏపూరి భాస్కరరావు దంపతులు.



04

## తెలంగాణ పీజీ మెడికల్ రిజర్వేషన్‌పై పిల్ కొట్టివేత

సుప్రీంకోర్టు ఉత్తర్వులు




## నేడు గ్రూప్-1 ఫలితాలు

టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో మార్కుల వివరాలు

# బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర

## భారాస, భాజపాలది తొండి వాదన

- రైతన్నలు.. నేతన్నలకు సమప్రాధాన్యం
- ఆసిఫాబాద్ వైద్యకళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్

హైదరాబాద్ : వెనకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా మొగ్గలోనే తుంచేయాలనే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బలహీనవర్గాలకు రిజర్వేషన్లు వస్తే అధికారంలో వాటా అడుగుతారని భావించి భారాస, భాజపాలు కులగణన లెక్క తప్పని తొండివాదన తెస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో కులగణనకు పునాదిరాయి పడితే.. పురిట్లోనే గొంతు నొక్కాలని కొందరు కుట్ర చేస్తున్నారన్నారు. దీన్ని తిప్పికొట్టి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్ అమలుచేసి చూపిస్తామని సీఎం

మిగతా 2 లో





# 2026 మార్చి నుంచి కాజీపేటలో కోచ్‌ల ఉత్పత్తి

## రూ.716 కోట్ల వ్యయం.. 65 శాతం పనుల పూర్తి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్:** కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో 2026 మార్చి నుంచి రైలు కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభమవుతుందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతినెలా 50 చొప్పున ఏడాదికి 600 ఆధునిక ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయని

మిగతా 2 లో

# ఎమ్మెల్యే కోటా అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం

- అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ సామాజిక న్యాయం
- ఎస్సీ, ఎస్టీతోపాటు మహిళకు సీటు కేటాయింపు
- అనూహ్యంగా తెరపైకి రాములమ్మ పేరు
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే అవకాశం!
- అద్దంకి దయాకర్‌కు ఎట్టకేలకు దక్కిన చాన్స్
- శంకర్‌నాయక్‌కు సీనియర్ నేతలందరి మద్దతు
- అంతా సీఎం రేవంత్‌రెడ్డి సూచించిన వారే!
- నేటితో ముగియనున్న నామినేషన్ల గడువు

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి, శంకర్‌నాయక్

ఒక సీటు మిత్రపక్షం సీపీఐకి కేటాయింపు



05

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 పార్టీలూ అనూహ్యంగా అభ్యర్థిత్వాలను ప్రకటించాయి! కాంగ్రెస్ తన అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్‌లను ప్రకటించింది! ఇక, ఎప్పటి నుంచో అధ్యక్షా.. అనాలని కోరుకుంటున్న దాసోజు శ్రవణ్‌ను బీఆర్ఎస్ ఎంపిక చేసింది! మిత్రపక్షం సీపీఐకి కాంగ్రెస్ ఇచ్చిన సీటులో నెల్లికంటి సత్యం పేరును ఖరారు చేసింది. ఈసారి విశేషం ఏమిటంటే.. నల్లగొండ జిల్లా జాక్‌పాట్ కొట్టడం! ఆ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్సీలు కాబోతుండడం..!



# గురుకులాలకు రూ.11 వేల కోట్లు

- అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో
- 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

02

*అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను రూ.11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తూ విద్యాశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.*

# రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు శుద్ధ అబద్ధం

- మహిళా దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ పచ్చి మోసం
- మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్: "మహిళా నోత్సవం సందర్భంగా నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క శుద్ధ అబద్ధాలు

మిగతా 2 లో





# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఒకరి మృతదేహం లభ్యం

- టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్‌గా నిర్ధారణ
- సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌ల సంతాపం
- బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం

05

# మాట నిలబెట్టుకోలేని సీఎం రాజీనామా చేయాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



02

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
10 మార్చి
2025




# బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర

మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. బీసీల లెక్క పక్కాగా తేలి.. చదువులు.. ఉద్యోగాలు.. రాజకీయాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానంచేస్తే అది కేంద్రం మెడపై కత్తిలా వేలాడుతుందని అడ్డుకుంటున్నారన్నారు. ఆవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ మహాసభల ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ముఖ్య అతిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కులగణన చేపట్టిన ముఖ్యమంత్రికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ మహాసభ ఏకగ్రీవ తీర్మానం చేసి.. ఆయన్ను సన్మానించింది. ఈ సందర్భంగా రేవంత్ స్వయంగా మగ్గం నేశారు. అనంతరం సభలో మాట్లాడారు. పద్మశాలీలకు న్యాయం చేయడమే లక్ష్యం 'కాంగ్రెస్ ప్రభుత్వం మండల్ కమిషన్ వేయకుంటే 27 బలహీన వర్గాలకు రిజర్వేషన్ వచ్చేదా? భారాస ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేలో తేల్చిన బీసీల లెక్క 51 శాతం అయితే మాప్రభుత్వం సామాజిక సర్వేలో 56.33 శాతం అని నిర్ధారించిం. గతంలో ఉన్నత కులాలవారు 21 శాతం అని తేలగా.. మా సర్కారు 15.28 శాతం అని పక్కాలెక్క తేలిస్తే తప్పంటున్నారు. కులగణన సర్వేలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ జోడోయాత్ర సందర్భంగా చెప్పినట్లు రాష్ట్రంలో కులగణన చేశాం. రైతన్నలు, నేతన్నలకు సమప్రాధాన్యం ప్రభుత్వ లక్ష్యం. ఆత్మగౌరవంలోనే కాదు.. త్యాగంలోనూ పద్మశాలీలు ముందుంటారు. రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీనే ఇందుకు నిదర్శనం. ఏ అవకాశం వచ్చినా పద్మశాలీలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం. మేం అధికారంలోకి రాగానే కేంద్రంతో చర్చించి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐటీహెచ్) ఏర్పాటు చేసి.. దానికి బాపూజీ పేరు పెట్టాం.



పద్మశాలీలకు చెల్లించాల్సిన బకాయిలు, విద్యుత్ బిల్లులు, యార్న్ డిపో సహా పలు అంశాలను పరిష్కరించాం. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు నాణ్యమైన చీరల కోసం రూ.600 కోట్ల ఆర్డర్ ఇచ్చాం. తెలంగాణ మలిదశ ఉద్యమంలో టైగర్ ఆలె నరేంద్రను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిని చేసిం. గాంధీభవన్‌లో సేవలంంచిన రాపోలు ఆనందభాస్కర్‌ను రాజ్యసభకు పంపాం. మాజీ ఎమ్మెల్యే అనిల్‌కు మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చాం. ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలకు కొండాలక్ష్మణ్ బాపూజీ పేరు పెడతాం. మహారాష్ట్ర ఎన్నికల సమయంలో సోలాపూర్ పద్మశాలీలు కోరినట్లు భవన నిర్మాణానికి రూ.కోటి నిధులను అంస్తాం" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 15 నెలల కాలంలోనే రూ.1600 కోట్ల నేతన్నల బకాయిలు, ఇతర కార్యక్రమాలకు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌కు దక్కుతుందన్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి నరహరి, మాజీమంత్రి హనుమంతరావు, అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కంగట్ల స్వామి, రాష్ట్రాధ్యక్షుడు మురళి సహా పలువురు ప్రసంగించారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మినరల్ కార్పొరేషన్ ఛైర్మన్ ఇ.అనిల్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

# 2026 మార్చి నుంచి కాజీపేటలో కోచ్‌ల ఉత్పత్తి

మొదటి పేజీ తరువాయి



తెలిపారు. కోచ్‌లు, వ్యాగన్ల ఉత్పత్తి, మరమ్మతు చేసే ఈ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు రూ.716 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటివరకు 65 శాతం పనులు పూర్తయ్యాయని, దాదాపు రూ.360 కోట్ల నిధులు ఖర్చయ్యాయని ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఇంజిన్ అవసరం లేని ఈఎంయూలు..'కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ దేశ రైలు కోచ్‌ల తయారీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుం. వరంగల్ ప్రాంత ఆర్థికాభివృద్ధికీ దోహదం చేస్తుం. ఇక్కడ ఆధునిక ఎల్‌హెచ్‌బీ కోచ్‌లతో పాటు ఇంజిన్ ప్రత్యేకంగా అవసరం లేని ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్లు(ఈఎంయూ) ఉత్పత్తి అవుతాయి. నెలకు రెండేసి ఈఎంయూ ఉత్పత్తి అవుతాయి. ఒక్కో దాంట్లో 12 బోగీలు ఉంటాయి. ఎంఎంటీఎస్, మెట్రో రైళ్లు ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్లే. ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు, ఈఎంయూలతో పాటు గూడ్సు రైళ్ల వ్యాగన్లూ ఉత్పత్తి అవుతాయి. ఏడాకి 2,400 వ్యాగన్ల ఉత్పత్తి లక్ష్యంగా ఉం. 160 ఎకరాల్లో నిర్మిస్తున్న యూనిట్‌లో 60,753 చ.మీ. విస్తీర్ణంలో ప్రీఇంజినీర్డ్ భవనాలు వస్తాయి' అని కేంద్ర మంత్రి వివరించారు.

# తెలంగాణ పీజీ మెడికల్ రిజర్వేషన్‌పై పిల్ కొట్టివేత

## సుప్రీంకోర్టు ఉత్తర్వులు



**న్యూఢిల్లీ :** పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సెస్)రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.ఈశ్వరయ్య దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టేసిం. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించిం. "పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేం" అని స్పష్టం చేసిం. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేశారు. "పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దానివల్ల రిజర్వ్‌డ్ కేటగిరీ సీట్లు తగ్గిపోతున్నాయి. ఈ నిబంధనను మార్చాలి" అని ఆయన కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని పేర్కొం. ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టులు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసిం. ఒకవేళ ఏ హైకోర్టు ముందుకైనా ఇలాంటి అంశాలు వస్తే ఆ కోర్టులు వాటిని ఆయా కేసులకున్న యోగ్యత (ఇండివిడ్యువల్ మెరిట్స్) ఆధారంగా సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలను అనుసరించి పరిశీలించాలని ఆదేశించిం.

# నేడు గ్రూప్-1 ఫలితాలు

## టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో మార్కుల వివరాలు

**హైదరాబాద్:** తెలంగాణలో 563 గ్రూప్-1 సర్వీసుల పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల్లో అభ్యర్థులు పొంన ప్రాథమిక మార్కుల వివరాలు సోమవారం టీజీపీఎస్సీ వెల్లడించనుం. గ్రూప్-1 ప్రధాన పరీక్షలకు 21,093 మంది హాజరయ్యారు. ఫలితాల వెల్లడిలో భాగంగా తొలుత ప్రధాన పరీక్షల మార్కుల ప్రకటనతో గ్రూప్-1 తుది నియామక ప్రక్రియ ప్రారంభం కానుం. ఆ తరువాత అభ్యర్థుల నుంచి రీకౌంటింగ్ ఆప్షన్లు స్వీకరించి, ఆ ప్రక్రియ ముగిసిన అనంతరం 1:2 నిష్పత్తిలో జాబితా వెల్లడించనుం. అభ్యర్థులు సాధించిన మార్కుల వివరాలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో పొందుపరచనున్నట్లు కమిషన్ తెలిపింది.

# మాట నిలబెట్టుకోలేని సీఎం రాజీనామా చేయాలి




**హైదరాబాద్ :** శాసనసభలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని సీఎం రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై చట్టం వచ్చేదాకా రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఉద్యోగాల భర్తీ నిపివేయాలన్నారు. ఆవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లేకుండా ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మాలల ఒత్తిడికి తలొగ్గి ఉద్యోగాలన్నీ వారికే కట్టబెట్టి మాగలకు, దళితుల్లోని అన్ని కులాలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. గ్రూప్, ఇతర శాఖల ఉద్యోగ ఫలితాల ప్రకటనను నిపివేయకుంటే రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్న వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ సోమవారం నుంచి అన్ని జిల్లాల్లో నిరవధిక దీక్షలు చేపడుతున్నామని, వీటిని చట్టం వచ్చే దాకా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో క్రాంతిదళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ యాదవ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, వివిధ సంఘాల నేతలు విఠల్, ఇస్మాయిల్, భిక్షపతి మాదిగ, సోమశేఖర్ మాదిగ, నరసింహ మాదిగ, కార్తీక్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలకు రూ.11 వేల కోట్లు

**అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్:** అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను రూ.11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తూ విద్యాశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో మూడు పాఠశాలలకు అనుమతి ఇవ్వగా తాజాగా ఇచ్చిన జీవోతో గురుకులాల సంఖ్య మొత్తం 58కి చేరుకుందన్నారు. వీటికి రూ.11,600 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అద్భుతమైన కార్యక్రమాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఆవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'దేశంలో ఎక్కడా లేనివిధంగా అంతర్జాతీయ నైపుణ్యాలతో సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తున్నాం. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అక్కడే వసతి గృహాలుంటాయి. డిజిటల్ ఎడ్యుకేషన్, మినీ యాంఫీ థియేటర్ ఉంటాయి. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సిలబస్ ఉంటుం. ప్రైవేటులో ఫీజులు చెల్లించి చదవలేని వారికి ఈ పాఠశాలలు ఎంతగానో ఉపయోగపడతాయి. సమాజానికి మేలు చేయాలన్న ఆలోచనతో మా పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే మార్గనిర్దేశకత్వంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా.. మా దృష్టంతా ప్రజల జీవనస్థితిగతులను ఏవిధంగా మెరుగుపరచాలనే దానిపైనే ఉంది' అని వెల్లడించారు.

**నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తాం: మంత్రి కోమటిరెడ్డి**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అంంచే విధంగా కృషి చేస్తోం. పేద విద్యార్థుల కోసం సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాం. కొత్తగా ఉస్మానియా ఆస్పత్రిని రూ.2,600 కోట్లతో నిర్మిస్తున్నాం. ఈ ఏడాది అల్వాల్, సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రులు, వచ్చే ఏడాది మార్చి నాటికి వరంగల్‌లోని సూపర్ మల్టీస్పెషాలిటీ, ఎల్బీనగర్ టిమ్స్ ఆస్పత్రులను అందుబాటులోకి తీసుకొస్తాం' అని చెప్పారు.

**విమర్శలు సరికాదు: పొంగులేటి**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. 'గత పదేళ్లలో భారాస ప్రభుత్వం గురుకుల పాఠశాలలను కోళ్లఫారాలు, పశువుల షెడ్లలో ఏర్పాటు చేసిం. గత ప్రభుత్వం చేసిన రూ.7.19 లక్షల కోట్ల రుణాలకు వడ్డీ, అసలు కిస్తీలు చెల్లిస్తూ కూడా.. పేదలకు అసౌకర్యం కలగకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. గురుకుల విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచాం. ప్రతిపక్షంలో ఉండి అనవసరంగా విమర్శలు చేయడం సరికాదు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికీ 3,500 ఇళ్ల చొప్పున గరిష్ఠంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేస్తాం. వచ్చే ఏడా ఇళ్ల లబ్ధిదారులను కూడా ముందే గుర్తిస్తాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు ఆదినారాయణ, రాగమయి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, కనకయ్య, తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.

# రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు శుద్ధ అబద్ధం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లు పచ్చి మోసం చేశారు. ఒకవేళ వారు చెప్పిం వాస్తవమైతే.. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, చెల్లించిన వడ్డీపై శ్వేతపత్రం విడుదల చేయాలి" అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, భారాస నేత ప్డె సుదర్శన్‌రెడ్డి తదితరులతో కలిసి ఆదివారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "గత అసెంబ్లీ సమావేశాల్లో నేను వేసిన ప్రశ్నకు 'రూ.5 లక్షల వరకు మాత్రమే ఎస్‌హెచ్‌జీ, స్త్రీనిధి రుణం తీసుకుంటే వడ్డీ లేని రుణమని 2015లో కేసీఆర్ ప్రభుత్వం జీవో ఇచ్చింది' అని మంత్రి సీతక్క సమాధానం చెప్పారు. అంతకంటే ఎక్కువ తీసుకుంటే బ్యాంకులు 12.5 శాతం వసూలు చేస్తున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందంతా వడ్డీ లేని రుణం అంటోం. రూ.21 వేల కోట్లు ఇవ్వకుండానే.. ఇచ్చినట్లు దగా చేస్తున్నారు. 2024 ఏప్రిల్ 1 నుంచి ఇప్పటివరకు ఉన్న వడ్డీ లేని రుణం సొమ్ము వెంటనే విడుదల చేయాలి. స్కూల్ యూనిఫాం కుట్టడానికి ఒక్కో జతకు భారాస ప్రభుత్వంలో రూ.50 ఛార్జీ ఇచ్చాం. రూ.75కు పెంచామని సీఎం పచ్చి అబద్ధం చెప్పారు. ఒకవేళ పెంచితే.. ఎక్కడ ఇచ్చారో చూపించాలి. మహిళల ప్రమాద బీమా చెక్కుల పంపిణీ కూడా పెద్ద జోక్‌గా మారిం. ప్రజాపాలన ఏడా పూర్తవుతున్న సందర్భంగా 2024 నవంబరు 7న వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో రూ.35 కోట్ల ప్రమాద బీమా చెక్కును మహిళా సంఘానికి అంంచారు. కానీ, డబ్బులు ఇప్పటికీ చెల్లించలేదు. ఆ నిధులకు మరో రూ.9 కోట్లు కపి.. రూ.44 కోట్ల చెక్కును మళ్లీ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రమాద బీమా నిధులను మహిళలకు చ్లెంచాలి. నన్ను బాడీ షేమింగ్ చేస్తూ భట్టి




మాట్లాడారు. దాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా. మహిళా సంఘాలకు భారాస హయాంలో వడ్డీ లేని రుణాలు రూ.10 వేల కోట్లు కూడా ఇవ్వలేదని భట్టి అంటున్నారు. మేం రూ.లక్ష కోట్లు ఇచ్చాం. నేను చెప్పిం తప్పయితే.. అసెంబ్లీలో చర్చ పెట్టండి. రేవంత్‌రెడ్డికి పాలన చేతకాక ప్రకృతిపై కూడా నిందలు వేశారు. కేసీఆర్ ఉన్నపుడు ఎండలు లేవా? ఈసారి సగటు వర్షపాతం కంటే ఎక్కువ నమోద్రైం. కేసీఆర్ హయాంలో నీళ్లు ఒడిసిపట్టారు. రేవంత్ విడిచిపెట్టారు. అందుకే నీళ్ల కరవు ఏర్పడిం. హైడ్రా, లగచర్ల బాధితులు, ఆశా వర్కర్లను, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను ఇబ్బంది పెట్టి రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందారు. ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదం జరిగితే ప్రభుత్వం సరిగా స్పందించలేదు" అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
10 మార్చి
2025





# యాదగిరిగుట్ట రథోత్సవంలో భక్తుల పులకింత...!!

"కళ్యాణ నరహరి కదలి వచ్చేవేళ ఎదురులేని దొరను ఎదురేగి పిలిచేము అంటూ కళ్యాణమూర్తులు రథంలో తరలివస్తుండగా భక్తులు గోవిందా... గోవిందా అని తన్మయత్వంతో స్తుతిస్తుండగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య విమాన రథోత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండుగ నిర్వహించారు....

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఆదివారం భక్తులు అత్యంత పెద్ద ఎత్తున పాల్గొని దివ్య విమాన రథోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు రాత్రి 8 గంటలకు రధం ముందు పసుపు కుంకుమ కలిపిన అన్నంతో బలిహరణం చేశారు ప్రధానికి విశేష పుష్పాలు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు గంటపాటు రథాన్ని ముస్తాబు చేశారు. రథాంగ హెూమం జరిపారు"



యాదగిరిగుట్టలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ఆదివారం అర్ధరాత్రి...కళ్యాణ నరహరి కదలి వచ్చేవేళ.... దివ్య విమాన రథోత్సవంలో భక్తుల పరవశం...

- వైభవంగా దివ్యవిమాన రథోత్సవం
- ప్రధానాలయం చుట్టూ దివ్యరథంలో ఊరేగిన లక్ష్మీనారసింహుడు
- భజనలు, కోలాట నృత్యాల నడుమ నేత్రపర్వంగా రథోత్సవం
- మహాపూర్ణాహుతిలో పాల్గొననున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- తొమ్మిదో రోజుకు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు
- నేడు పూర్ణాహుతి, చక్రతీర్థం నిర్వహించనున్న అర్చకులు

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి ప్రధానాలయ మాడవీధుల్లో నిర్వహించిన 'దివ్యవిమాన రథోత్సవం' సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం శ్రీమహావిష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై విహరించిన లక్ష్మీసమేత నారసింహుడు.. సాయంత్రం దివ్యరథంలో ఆసీనుడై భక్తులను కనువిందు చేశారు. సాయంత్రం ఆలయంలో నిత్య ఆరాధనలు ముగిసిన అనంతరం రాత్రి 9 గంటల నుండి స్వామివారి దివ్యవిమాన రథోత్సవాన్ని ఆలయ అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు. మొదట పశ్చిమ రాజగోపురం ఎదుట రథం ముందు ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యుల అర్చకత్వంలో అర్చకులు.. దాదాపుగా రెండు గంటల పాటు రథాంగ హెూమం, రథబలి వంటి పూజలను నిర్వహించి రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి 10.48 గంటలకు తులా లగ్నంలో లక్ష్మీ అమ్మవారిని పెండ్లాడిన నారసింహుడు.. ఆదివారం అందంగా అలంకరించిన రథంలో ఆశీనుడై ఆలయ మాడవీధుల గుండా ప్రధానాలయం చుట్టూ విహరించారు. కనులు మిరుమిట్లు గొలిపేలా అలంకరించిన రథంలో కల్యాణమూర్తులను అధిష్టింపజేసి రథోత్సవ వేడుకను రమణీయంగా నిర్వహించారు. రకరకాల పూలతో రథాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం శాస్త్రోక్తంగా రథోత్సవ ఘట్టాన్ని నిర్వహించారు. నూతన దంపతులైన లక్ష్మీనారసింహులను రథంలో అధిష్టింపజేసి రథోత్సవ తంతును ఆరంభించారు. వేదపారాయణాలు, అర్చకుల మంత్రోచ్ఛారణలు, సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాల హెూరులో రథోత్సవ ఘట్టం నయనానందకరంగా సాగింది. ప్రధానాలయ మాడవీధుల్లో లక్ష్మీనారసింహస్వామి జంట ఊరేగుతున్నంత సేపు భక్తుల జయజయ ధ్వానాలతో ఆలయ తిరువీధులు మార్మోగాయి. "యాదగిరివాసా గోవిందా...యాదాద్రీశా గోవిందా.. నమో నారసింహ" అనే నామస్మరణతో యాదగిరికొండ పిక్కటిల్లింది. ఇక రథం ముందు చేసిన భజనలు, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రథోత్సవం ముగిసే వరకు రథం ముందు యువకులు చేసిన డాన్సులు భక్తులను ఆనందపరవశుల్ని చేశాయి. ఇక రథోత్సవం సందర్భంగా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చేపట్టిన బందోబస్తుతో రథోత్సవం ప్రశాంతంగా ముగిసింది. రథోత్సవ వేడుకలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దంపతులు, ఆలయ అనువంశిక ధర్మకర్త బీ. నరసింహమూర్తి, ఈవో,అడిషనల్ కలెక్టర్

ఏపూరి భాస్కర్ రావు, డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు,రమేష్ బాబు, జూ శెట్టి కృష్ణ, రఘు, నవీన్ సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు పూర్ణాహుతి, చక్రతీర్థం

బ్రహ్మోత్సవాలలో భాగంగా పదో రోజైన సోమవారం ఉదయం 10:30 గంటలకు ఆలయంలో మహాపూర్ణాహుతి, చక్రతీర్థం నిర్వహించనున్నారు. అలాగే సాయంత్రం 6 గంటలకు శ్రీపుష్పయాగం, దేవతోద్వాసన, దోపు ఉత్సవాన్ని జరపనున్నారు. ఉదయం నిర్వహించే మహాపూర్ణాహుతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొననున్నారు. అనంతరం గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు.





భక్తులతో కలిసి రథోత్సవం ముందు డాన్స్ చేస్తున్న అడిషనల్ కలెక్టర్, గుట్ట ఆలయ ఈఓ. ఏపూరి భాస్కరరావు.









రథోత్సవం వద్ద జరిగిన పూజల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు అడిషనల్ కలెక్టర్ గుట్ట ఆలయం ఏపూరి భాస్కరరావు హనుమంజ్క ధర్మకర్త నరసింహామూర్తి డిప్యూటీ ఆలయ ఈవో దోర్భల భాస్కర శర్మ...

# "శ్రీమహావిష్ణువుగా శ్రీలక్ష్మీనారసింహుడు"

## శ్రీమహావిష్ణువు సేవతో ముగిసిన అలంకార సేవలు... తొమ్మిదో రోజుకు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా తొమ్మిదో రోజైన ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీమహావిష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై యాదాద్రీశుడు ప్రధానాలయ తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గత ఏడు రోజులుగా ఉదయం, రాత్రి సమయాల్లో పలు అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తూ కనువిందు చేసిన యాదగిరీశుడు.. ఆదివారం ఉదయం చివరగా శ్రీమహావిష్ణువు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రకరకాల పూలు, వజ్ర వైఢూర్యాలు, బంగారు ఆభరణాలు ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న స్వామివారి అలంకార సేవలు.. ఆదివారం చేపట్టిన శ్రీమహావిష్ణువు అలంకార సేవతో ముగిశాయని ప్రధానార్చకులు నల్లంథీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు తెలిపారు. అనంతరం తూర్పు రాజగోపురం ఎదుట స్వామివారి సేవను అధిష్టింపజేసి విష్ణుమూర్తి మహిమాన్వితం గురించి భక్తులకు ప్రవచించారు. అవతారాలన్నింటికీ మూలం శ్రీమహావిష్ణువేనని.. సృష్టిలోని జీవులకు బాధలు హెచ్చినప్పుడు, లోకంలో పాపం హద్దు మీరినప్పుడు,దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడం కోసం జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తూ ఉంటాడని భక్తులకు ప్రవచించారు. అధర్మం ప్రబలిన ప్రతిసారి ఏదో ఒక రూపంలో జన్మించి సమస్త లోకాలను సంరక్షిస్తూ భక్తులను రక్షిస్తూ ఉంటాడని వివరించారు. ఇంతటి మహత్తర, మహిమాన్వితమైన విష్ణుమూర్తి అవతార అలంకార సేవతో..అలంకార సేవలు ముగిశాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్, ఏఈవోలు గజవెల్లి రఘు, నవీన్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.









## బచ్చన్నపేట లో నీళ్ల కోసం ధర్నా

### చెరువులు ,కుంటలు నింపి రైతన్నను ఆదుకోవాలి

### బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్



జనగామ, మార్చ్ 9: (రోమింగ్ న్యూస్) జనగామ జిల్లా బుచ్చన్నపేట మండలంలో పంట పొలాలకు నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అంటూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా అనేక రోజులుగా పంట పొలాలకు నీళ్లు లేకపోవడంతో రైతులు అనేక విధాలుగా అవస్థలు ఫాలో అవుతున్నారని అంటూ వెంటనే చెరువులు కుంటలను నింపి రైతన్నను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో రైతుల ఆందోళన చేపట్టి జనగామ సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నా చేస్తూ రైతులు బైఠాయించడంతో రాకపోకలకు ఇబ్బందులు కలగడం వల్ల పోలీసులు జోక్యం చేసుకొని రైతులను రాకపోకలకు అడ్డంకులు కలిగించకుండా వారికి నచ్చి చెబుతూ రాకపోకలను పునరుద్ధరించారు. గోదావరి జలాలతో చెరువులను,కుంటలను నింపి,ఎండిపోయిన పంట పొలాలకు సాగునీరు వెంటనే అందించాలని నేను పక్షంలో రైతుల ఆధ్వర్యంలో ఉద్యమాలను తీవ్రతలు చేస్తామంటూ వారు హెచ్చరించారు.



## తెలంగాణ విద్యా చైతన్య వేదిక ఆత్మీయ సమ్మేళనం




రోమింగ్ న్యూస్, కరీంనగర్ : తెలంగాణ విద్యా చైతన్య వేదిక ఆధ్వర్యంలో మహిళల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన మహిళలను సన్మానిస్తూ ప్రశంసా పత్రం మరియు మొమేంటో లను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గుగ్గిల జయశ్రీ మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రతి రంగంలో తమదైన ముద్ర వేయాలని మహిళా ఉపాధ్యాయులకు, పాల్గొన్న మహిళలకు సూచించారు. భర్త ప్రోత్సాహం లేనిదే రాజకీయాల్లో రాణించడం కష్టసాధ్యమని అన్నారు అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మహిళలందరూ కూడా కుటుంబ బాగోగులు చూసుకుంటూనే వారు ఎన్నుకున్న రంగాల్లో 100% విజయం సాధించాలని ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోరారు మహిళా సాధికారత ఉంటేనే సమాజం అభివృద్ధి చెందినట్లు అని మహిళా సాధికారత కోసం మన అందరం కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని ప్రతి మహిళకు మహిళ యొక్క హక్కులు విధులు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఈ సందర్భంగా సూచించారు. ప్రస్తుతం మహిళలు ఆకాశం నుండి పాతాళం వరకు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి యొక్క ముద్రను వేస్తున్నారని తెలియజేశారు. సమానత్వ సమాజ స్థాపనకు మనందరం కృషి చేయాల్సిన బాధ్యత ఎంతో ఉందని తెలిపారు. ఇంకనూ ఎక్కడైనా మహిళలు నిర్లక్ష్యానికి గురైతే అవేర్నెస్ కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యాచైతన్య వేదిక అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం ఉపాధ్యక్షులు అరుకుటి మల్లేశం , జనసైన్యం పత్రిక ఎడిటర్ గుంటపల్లి స్వామి కట్టుకోజ్వల సరోజన, జాయ్ సీ, తాళ్లపల్లి భాగ్యలక్ష్మి, దూస లక్ష్మీనారాయణ, లావణ్య, నార్ల శ్రీనివాస్,కళ్యాణం గంగా భవాని సూర్ల వాణి, దూస స్వాతి, రాజేశ్వరి నాగలక్ష్మి, లు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## నేడు గుట్టకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల్లో పాల్గొననున్న గవర్నర్ జిష్ణుదేవ్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నేడు(సోమవారం) యాదగిరిగుట్టకు రానున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొననున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం యాగశాలలో నిర్వహించే మహాపూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం 9:30 గంటలకు హైదరాబాద్ రాజ్ భవన్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి.. ఉదయం 11 గంటల వరకు యాదగిరిగుట్టకు చేరుకోనున్నారు. నేరుగా కొండపైకి చేరుకుని ప్రధానాలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొననున్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ మృతి..!

### నాలుగు రోజుల క్రితం గుట్టలో

### అన్నమయ్య సంకీర్తనలు వినిపించిన బాలకృష్ణ ప్రసాద్

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతి చెందారు. గుండెపోటుతో తిరుపతిలోని స్వగృహంలో మృతి చెందారు. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు.సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ల మృతి తీరని లోటు అని ఆయన అన్నారు. ఇక టీటీడీ ఆస్థాన విద్వాంసుడుగా గరిమెళ్ల విశేష సేవలందించారు. గరిమెళ్ల కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని పేర్కొన్నారు. అయితే వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన ఘనత గరిమెళ్ల సొంతం. వినరో భాగ్యము విష్ణుకథ, జగడపు చనువుల జాజర, పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధ కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చాడు. సంప్రదాయ కర్ణాటక, లలిత, జానపద సంగీతంలోనూ ప్రసిద్ధులు. 1978 నుండి 2006 వరకు టిటిడిలో ఆస్థాన గాయకుడిగా పనిచేసారు గరిమెళ్ళ. 600లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేశారు. ప్రస్తుతం యాదాద్రిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో పాల్గొని కీర్తనలు కూడా చేశారు.



## సాహిత్య సృజనలో మేటి తూర్పు మల్లారెడ్డి





### ఆచార్య లక్ష్మీనారాయణ.

భువనగిరి, రోమింగ్ న్యూస్: తెలుగు సాహిత్య సృజనలో తనదైన ప్రతిభను చాటుతూ వచ్చే తరాలకు మార్గదర్శిగా నిలిచిన గొప్ప కవి డాక్టర్ తూర్పు మల్లారెడ్డి అని విశ్రాంత ఆంగ్లాచార్యులు ఆచార్య లక్ష్మీ నారాయణ అన్నారు..ఈ రోజు భువనగిరి ఎస్.ఎల్ ఎన్. ఎస్ డిగ్రీ కళాశాలలో జరిగిన డాక్టర్ తూర్పు మల్లారెడ్డి శతకం శ్రీ యాదగిరి నరసింహ శతకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు. తెలుగు భాషా సాహిత్యాల బోధనలో తన విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దిన ఘనత మల్లా రెడ్డిది అన్నారు.కవిత్వం రాసినా,విమర్శ రాసినా, ఉపన్యా సం ఇచ్చినా అందులో ఆయన ప్రత్యేకత ఉంటుందన్నారు.కళాశాల గౌరవ కార్యదర్శి డాక్టర్ టి. ఎన్.వంశ తిలక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎన్.శ్రీనివాస్,శతావధాని డాక్టర్ మలుగ అంజయ్య,ప్రఖ్యాత పద్యకవులు దోరవేటి చెన్నయ్య,డాక్టర్ నలవోలు నరసింహా రెడ్డి,దేవినేని అరవింద రాయుడు, వాకిటి రాంరెడ్డి, గుమిడెల్లి వెంకన్న, రెబ్బ మల్లికార్జున్, విశ్రాంత ప్రధానాచార్యులు శ్రీనివాస్,రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు బుచ్చయ్య ,సామ మల్లారెడ్డి ,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా పద్య కవితా పఠనం నిర్వహించారు..ఇందులో పాలకుర్తి రామమూర్తి, బండిరాజుల శంకర్, మేరుగు మల్లేశం,గోధుమకుంట పోచయ్య,దేవినేని అరవింద రాయుడు,డాక్టర్ పాండాల మహేశ్వర్ గౌడ్,శిఖ గణేష్, గుమిడెల్లి వెంకన్న ,రాపోలు అరుణాస్వామి కవితా పఠనం చేశారు. పద్య కవులు ఘనంగా సన్మానించారు..





# ఎమ్మెల్యే కోటా అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠకు తెర పడింది. అయితే అనూహ్యంగా పార్టీ ఫైర్ బ్రాండ్ విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, సుదీర్ఘకాలంగా డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కేతావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీ విజయశాంతి పేర్లను పార్టీ అధిష్ఠానం ఆదివారం ప్రకటించింది. ఒక సీటును మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఈ మేరకు ప్రతిపాదనను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ (సంస్థాగత వ్యవహారాలు) ప్రకటించారు. మొత్తం ఐదు సీట్లకు ఎన్నికలు జరుగుతుండగా.. పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని బట్టి నాలుగు సీట్లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్.. అందులో ఒకటి మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మిత్రధర్మంలో భాగంగా ఆ పార్టీకి ఇచ్చింది. మొత్తంగా ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్దపీట వేసింది. ఎస్సీ, ఎస్టీతోపాటు ఒక మహిళకు అవకాశం కల్పించింది.



## రేవంత్‌రెడ్డి సూచించిన అభ్యర్థులకే!

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా తనకు కావాల్సిన వారికి దక్కించుకున్నారని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. అద్దంకి దయాకర్‌కు సరైన సమయంలో అవకాశం కల్పిస్తామని రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరించారని అంటున్నారు. వాస్తవానికి అభ్యర్థుల పేర్లను ఖరారు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఉదయమే ఢిల్లీకి రావాల్సి ఉంది. అయితే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అందుబాటులో లేకపోవడంతో చివరి నిమిషంలో వారు పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లోనే అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన చర్చలు జరిపారు. ఆ మేరకే కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కాగా, ఈ దఫా ఓసీలకు సీటు కేటాయించొద్దని అధిష్ఠానం నిర్ణయించడంతో ఎమ్మెల్సీ సీటుపై ఆశలు పెట్టుకున్న ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నిరాశ ఎదురైంది. ఆయనతోపాటు రేసులో చివరిదాకా ఉన్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీనియర్ నేత జెట్టి కుసుమ్‌కుమార్‌కూ నిరాశే ఎదురైంది.

## ఎట్టకేలకు అద్దంకికి అవకాశం..

తెలంగాణ ఏర్పడిన దగ్గర్నుంచీ అద్దంకి దయాకర్‌ను ఊరిస్తూ వస్తున్న చట్టసభల్లో ప్రాతినిథ్యం.. ఎట్టకేలకు దక్కనుంది. 2014, 2018 ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దయాకర్ స్వల్ప తేడాతో ఓడిపోయారు. 2023 ఎన్నికల్లో తుంగతుర్తి సీటును మందుల సామేలుకు ఇచ్చిన అధిష్ఠానం.. అద్దంకికి ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చింది. ఇటీవల రెండు సీట్లకు జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును తొలుత అద్దంకి దయాకర్‌కు ఖరారు చేసినా.. చివరి క్షణంలో అభ్యర్థిని మార్చేసింది. ఈ దఫా ఎమ్మెల్సీ సీటు కూడా చివరి వరకూ సస్పెన్స్‌గానే నిలిచింది. ఈ సీటును మాదిగకు కేటాయించాలా.. లేక మాలకు కేటాయించాలా అన్న తర్జన భర్జన నడిచింది. ఒక దశలో మాదిగ, మాల సామాజిక వర్గాలకు చెరోటి కేటాయించాలన్న అంశంపైనా చర్చ నడిచింది. అయితే సీపీఐకి ఒక సీటు కేటాయించడంతో రెండు సామాజిక వర్గాల్లో ఒక దానికే సీటు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌తో ఫోన్ ద్వారా చర్చలు జరిపిన అధిష్ఠానం.. చివరికి అద్దంకి దయాకర్ పేరును ఖరారు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతోనే అద్దంకి దయాకర్‌కు అభ్యర్థిత్వం లభించిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన దయాకర్ అద్దంకి దయాకర్ విద్యార్థి దశ నుంచి సామాజిక, విద్యార్థి ఉద్యమాల్లో పనిచేశారు.

## అధిష్ఠానం ఆశీర్వాదంతో విజయశాంతి

తొలుత వెండితెరపై, ఆ తర్వాత రాజకీయాల్లోనూ ఫైర్‌బ్రాండ్‌గా కొనసాగిన విజయశాంతి.. ఎమ్మెల్సీ అభ్యర్థుల రేసులో అనూహ్యంగా తెరపైకి వచ్చారు. ఇటీవల ఆమె అధిష్ఠానం పెద్దలను కలిసి తన అభ్యర్థిత్వం కోసం ప్రయత్నాలు చేసుకున్నారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సోనియా సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి.. 2018 ఎన్నికల తర్వాత బీజేపీలో చేరారు. అయితే ఆ పార్టీ రాజకీయాల్లో ఇమడలేక 2023 ఎన్నికలకు ముందు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆమె చేరే సమయంలోనే పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీ సీటు ఇస్తామని అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే హామీ ఇచ్చారు. అధిష్ఠానాన్ని కలిసిన విజయశాంతి ఈ హామీని గుర్తు చేసినట్లు చెబుతున్నారు. ఈ హామీతోపాటు బీసీ మహిళ కోటాలో విజయశాంతిని అభ్యర్థిగా అధిష్ఠానం నిర్ణయించింది. అయితే విజయశాంతిని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆమె మూలాలకు సంబంధించిన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. 2005లో తల్లి తెలంగాణపార్టీని స్థాపించిన తొలిరోజుల్లో తన స్వస్థలం ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలం రామన్నగూడెంగా విజయశాంతి ప్రకటించుకున్న సంగతి తెలిసిందే.

## సామాన్య కార్యకర్త నుంచి ఎదిగిన శంకర్‌నాయక్

కేతావత్ శంకర్‌నాయక్.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగారు. ప్రస్తుతం నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శంకర్‌నాయక్.. జానారెడ్డికి సన్నిహితుడిగా పేరుంది. దీనికితోడు టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి ఉత్తమ్ ఆయన అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిచారు. పార్టీలో 30ఏళ్ల సీనియారిటీ ఉండడం కూడా శంకర్‌నాయక్‌కు కలిసొచ్చింది. శంకర్‌నాయక్ స్వగ్రామం నల్లగొండ జిల్లాలోని కేతావత్ తండా. డిగ్రీ పూర్తయిన వెంటనే యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన శంకర్‌నాయక్ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించేవారు. సొంత మండలం దామరచర్ల నుంచి రెండు పర్యాయాలు జడ్పీటీసీ సభ్యుడిగా, ఒక పర్యాయం ఎంపీపీగా ఎన్నికయ్యారు. మూడు పర్యాయాలూ జనరల్ స్థానం నుంచే శంకర్‌నాయక్ ఎన్నికవడం రాజకీయాల్లో అప్పట్లో విశేషంగా చెప్పుకొన్నారు.

## నామినేషన్ల దాఖలుకు నేడే ఆఖరు


ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు సోమవారం సాయంత్రం 3 గంటలకు ముగియనుంది. ఇప్పటి దాకా 4 నామినేషన్లు దాఖలైనా.. వాటిలో ఒక్కటీ ప్రధాన పార్టీల నుంచి వచ్చినవి కావు. ఈ నామినేషన్లు.. స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడం లాంఛనమే. కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలకు అభ్యర్థులను ప్రతిపాదించేంత సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోవడంతో ఆ రెండు పార్టీలూ తమ అభ్యర్థులను రంగంలోకి దింపే అవకాశం లేదు. బీజేపీ.. తన అభ్యర్థిని రంగంలోకి దించాలంటే బీఆర్ఎస్ మద్దతు తీసుకోవడం ఒక్కటే మార్గం. అయితే బీఆర్ఎస్ మద్దతు తీసుకునే ప్రసక్తే ఉండదంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు. ఇక ఎంఐఎం తన అభ్యర్థిని రంగంలోకి దింపాలంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఒకరి మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులను ప్రకటించి, ఒకటి సీపీఐకి ఇవ్వడంతో ఆ పార్టీ మద్దతు ఎంఐఎంకు లభించే అవకాశం లేదు.

# జూన్ 1న టీజీఎడ్‌సెట్

**హైదరాబాద్ :** రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025ను జూన్ 1వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఆచార్య వెంకట్రాంరెడ్డి తెలిపారు. ఆదివారం హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ ఉపకులపతి ఆచార్య ప్రతాప్‌రెడ్డి సమక్షంలో షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ వివరాలను వెల్లడించారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 12 నుంచి మే 13వ తేదీ వరకు, రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పరీక్ష ఆన్‌లైన్ విధానంలో మొదటి సెషన్ ఉదయం 10-12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2-4గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం edcet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్‌కు ఇక ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు

## అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ నిర్ణయం




**హైదరాబాద్:** ముఖ్యమంత్రి సహాయ ని(సీఎంఆర్‌ఎఫ్) కోసం ఇక నుంచి ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం అమల్లోకి వచ్చిం. దళారుల ప్రమేయాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుం. ఆరోగ్యశ్రీ లేనివారు, ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగానే ఉన్న బాధితులు అత్యవసర చికిత్సలకు సీఎంఆర్‌ఎఫ్ సాయం కోసం అభ్యర్థిస్తుంటారు. ఖరీదైన వైద్యం అవసరమయ్యే పేదలకు స్థానిక ప్రజాప్రతినిధుల సిఫారసు మేరకు ప్రభుత్వం సాయం అందిస్తోం. చికిత్సలకు అయ్యే ఖర్చుకు లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ)ని సంబంధ ఆసుపత్రికి ప్రభుత్వం జారీ చేస్తుం. ప్రస్తుతం ఆసుపత్రి ఇచ్చిన ఎస్టిమేట్స్‌తో స్థానిక ఎమ్మెల్యే ప్రమేయంతో బాధితులు సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ ప్రక్రియ అంతా మాన్యువల్‌గా జరగుతోం. అయితే సీఎం కార్యాలయంలో ఎవర్ని సంప్రంచాలో తెలియక బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడే దళారులు రంగప్రవేశం చేస్తున్నారు. ఎమ్మెల్యే లెటర్ ఇప్పిస్తామని.. సీఎం కార్యాలయంలో పనిచేయిస్తామని నమ్మించి డబ్బులు గుంజుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుల నుంచి ఎల్వోసీ మంజూరు వరకు ఆన్‌లైన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిం. ప్రభుత్వం గతేడా సీఎంఆర్‌ఎఫ్ కింద మొత్తం రూ.830 కోట్లు విడుదల చేసిం. తద్వారా 1.66 లక్షల మం లబ్ధి పొందారు. ఒక్క నిమ్స్‌కే రూ.138 కోట్లు జమ అయ్యాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి, నిలోఫర్, ఈఎన్‌టీ, ఉస్మానియా, గాంధీలతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో బాధితుల చికిత్సకయ్యే ఖర్చును సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వమే భరిస్తోం. వీటిలో అత్యధికంగా చిన్నపిల్లల ఆపరేషన్లు, అవయవ మార్పిళ్లు ఉన్నాయి. తాజా నిబంధనల మేరకు సీఎంఆర్‌ఎఫ్ పోర్టల్‌లో, నిమ్స్ అయితే ఆ ఆసుపత్రి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత విభాగాధిపతి, నోడల్ అధికారులు అర్జీని పరిశీలించి సంబంధిత ఎమ్మెల్యేతో పాటు సీఎం కార్యాలయానికి పంపిస్తారు. బాధితులకు కూడా ప్రతిని అందిస్తారు. ఎవరి ప్రమేయం లేకుండానే ఆన్‌లైన్‌లోనే ప్రక్రియ కొనసాగుతుం. ఒకవేళ దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే.. సీఎంఆర్‌ఎఫ్ విభాగం సిబ్బంది ఆరా తీసి వెంటనే పరిష్కరిస్తారు. తద్వారా డబ్బు కోసం సీఎం కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం ఉండదని, గతంలో కంటే వేగంగా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు.

# చేనేత కార్మికులకు రూ.లక్ష లోపు వ్యక్తిగత రుణాల మాఫీ : తుమ్మల



**హైదరాబాద్:** తెలంగాణలోని చేనేత కార్మికులకు రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తూ ప్రభుత్వం ఆవారం ఉత్తర్వు (జీవో నం.56) జారీ చేసిం. దీని కోసం రూ.33 కోట్లను విడుదల చేసిం. 2017 ఏప్రిల్ 1 నుంచి గత ఏడా మార్చి 31 వరకు రుణాలున్న వారికి ఈ మాఫీ వర్తిస్తుందని ఉత్తర్వులో పేర్కొం. దీని ద్వారా రాష్ట్రంలోని 5,691 మంకి లబ్ధి చేకూరనుం. గత సెప్టెంబరు 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ప్రారంభోత్సవంలో చేనేత కార్మికులకు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు. దీనికి అనుగుణంగా చేనేత శాఖ కసరత్తు చేపట్టిం. గత ప్రభుత్వం 2017 మార్చి 31 వరకు చేనేత రుణమాఫీ అమలు చేసినందున... 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఉన్న రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించిం. దీనికి అనుగుణంగా చేనేత కార్మికులు తీసుకున్న రుణాల సమాచారాన్ని సేకరించిం. మొత్తం 5,691 మంకి వ్యక్తిగత రుణాలు ఉన్నట్లు గుర్తించిం. వారికి రూ.33 కోట్లు అవసరమని ప్రభుత్వానికి నివేదించిం. దీనికి అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చిం. ఇది నేతన్నలకు తీపి కబురని, వారికి అన్ని విధాలా అండగా ఉంటున్న ప్రభుత్వం మరింత మేలు చేసేందుకు రుణమాఫీ నిర్ణయం తీసుకుందని చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. నిధులను విడుదల చేసిన సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


# ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో ఒకరి మృతదేహం లభ్యం

### టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్‌గా నిర్ధారణ

### సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌ల సంతాపం

### బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం

**హైదరాబాద్, మహబూబ్‌నగర్ :** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) సొరంగంలో చిక్కుకున్నవారిలో ఎట్టకేలకు ఒకరి ఆచూకీని ఆవారం కనుగొన్నారు. 16 రోజుల అన్వేషణ అనంతరం ఒక ఇంజినీర్ మృతదేహాన్ని సహాయ బృందాలు గుర్తించాయి. గత నెల 22న ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో చోటుచేసుకున్న దుర్ఘటనలో 8 మం చిక్కుకుపోయారు. సొరంగాన్ని తొచే టన్నెల్ బోరింగ్ యంత్రం (టీబీఎం) కట్టర్ పైభాగం నుంచి ఒక్క ఉదుటన భారీగా పొంగివచ్చిన నీళ్లు, బురదతో ఈ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి సొరంగంలో సహాయచర్యలు కొనసాగుతుండగా ఎట్టకేలకు ఒక మృతదేహాన్ని గుర్తించి వెకితీశారు. ఎత్తు, చేతి కడియం తదితర ఆనవాళ్లను బట్టి పంజాబ్‌కు చెంన టీబీఎం ఆపరేటర్ గుర్‌ప్రీత్‌సింగ్ (40)గా గుర్తించారు. ఈ మేరకు నాగ్కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రకటించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల పరిహారం అంంచనున్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని స్వస్థలానికి తరలించనున్నట్లు తెలిపారు. సహాయచర్యల్లో భాగంగా సొరంగం లోపల పేరుకుపోయిన మట్టి, టీబీఎం యంత్రం గువన డాప్లర్ సంకేతాలతో కొన్ని ప్రాంతాలను గుర్తించారు. కేరళకు చెందిన కెడావర్ శునకాలు (స్నిఫర్స్) కూడా పలువురి ఆనవాళ్లను పసిగట్టాయి. శనివారం రాత్రి షిఫ్టులో వెళ్లిన సింగరేణి, ర్యాట్‌హోల్ మైనర్స్, హైడ్రా,





ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, ఆర్మీ, ఇతర సహాయ బృందాలు టీబీఎం ఎడమవైపు భాగంలో తవ్వుతుండగా ఆరు అడుగుల లోతులో మొదట కుడిచేతి వేళ్లు, చేతి కడియం కనిపించాయి. అధికారుల సూచనల మేరకు మృతదేహాన్ని వెలికితీసేందుకు రాత్రి షిఫ్టుతో పాటు ఆదివారం ఉదయం షిఫ్టులో వెళ్లిన సహాయ బృందాలు తీవ్రంగా శ్రమించాయి. గత మూడు రోజులుగా డీ2 అనే ప్రాంతంలో ఐదడుగుల మేర తవ్వారు. అక్కడ ఓ వైపు నీటి ఊట, మరోవైపు గట్టిదనంతో ఉన్న మట్టి, రాళ్లు, ఇతర శిలాలు, టీబీఎంకు సంబంధించిన ఇనుప రేకులు, విడిభాగాలు పేరుకుపోవటంతో అతికష్టమ్మీద మరో ఐదడుగులు తవ్వారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని జాగ్రత్తగా వెలికితీశారు. ఇంజినీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటూ ఇటూ మరో ముగ్గురి జాడ ఉన్నట్లు అనుమానిస్తున్నారు. సోమవారం నాటికి మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉందని సహాయ బృందాలు తెలిపాయి. మిగిలినవారు సొరంగం చిట్టచివరి భాగం వద్ద టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. కొనసాగుతున్న గాలింపు చర్యలుఆవారం ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, ఎన్‌జీఆర్ఐ, కేరళ జాగిలాలు, ఇతర అన్ని సహాయ బృందాలు సొరంగంలోకి వెళ్లాయి. దాదాపు 157 మం వరకు ఉదయం షిఫ్టులో ఉన్నారు. సొరంగంలోని వ్యర్థాలను కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు పంపిస్తున్నారు. టీబీఎం కట్ చేయడం, బురద, రాళ్లు, మట్టి తొలగింపు, నీటి తవ్వకాల పనులు కొనసాగుతున్నాయి. విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, నాగ్కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, బీఆర్వో సీనియర్ అధికారి పరీక్షిత్ మెహ్రా, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తదితరులు పరిస్థితులను సమీక్షించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
10 మార్చి
2025





# గూగుల్‌పేలో బిల్లు పేమెంట్స్‌పై ఫీజు

గూగుల్‌కు చెందిన పేమెంట్ యాప్ గూగుల్ పే విద్యుత్, గ్యాస్ వంటి బిల్ పేమెంట్లపైనా ఛార్జీలు వసూలు చేస్తోంది. ఇప్పటివరకు ఈతరహా లావాదేవీలపై ఎలాంటి ఫీజూ విధించేది కాదు. ఇకనుంచి క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు ద్వారా చేసే లావాదేవీలపై కన్వీనియన్స్ ఫీజు రూపంలో స్వల్ప మొత్తంలో రుసుము వసూలుచేసేందుకు సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలకు మాత్రం ఈ ఛార్జీలు వర్తించవు. ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లైన పేటీఎం, ఫోన్‌పే సంస్థలు ఇప్పటికే ఈతరహా ఫీజును వసూలుచేస్తుండగా.. ఇన్నాళ్లూ ఉచితంగా అందించిన గూగుల్ పే సైతం ఇకనుంచి వాటి బాటలోనే నడవనుంది. గూగుల్‌పే మొబైల్ రీఛార్జీలపై రూ.3 కన్వీనియన్స్ ఫీజు రూపంలో గతేడాది నుంచి వసూలుచేస్తోంది. ఇకపై క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా చేసే విద్యుత్, గ్యాస్ బిల్ పేమెంట్లపై 0.5 శాతం నుంచి 1 శాతం వరకు ఛార్జీలు విధిస్తున్నట్లు తెలుస్తోంది. గూగుల్‌పేలో ఇటీవల క్రెడిట్ కార్డ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించిన




ఓ యూజర్‌కు ఈ అనుభవం ఎదురైనట్లు ఓ ఆంగ్లమీడియా సంస్థ ఉదాహరణను ఉటంకించింది. తాను చెల్లించిన కరెంట్ బిల్‌పై రూ.15 కన్వీనియన్స్ ఫీజు రూపంలో గూగుల్ పే వసూలు చేసినట్లు ఆ వ్యక్తి పేర్కొన్నాడు. దీంతో ఈ పేమెంట్ ప్లాట్‌ఫామ్ ఇప్పటికే ఛార్జీల వసూలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈ రుసుములు అందరికీ వర్తిస్తాయా? లేదా? అనే విషయం ఇంకా తెలియరాలేదు. భవిష్యత్‌లో అందరినుంచీ ఈ ఫీజు వసూలు చేసే అవకాశం ఉందని టెక్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే దీనిపై గూగుల్ పే ఎక్కడా అధికారికంగా వివరాలు వెల్లడించలేదు. గూగుల్‌పే వెబ్‌సైట్ ప్రకారం.. కార్డ్ పేమెంట్ ప్రాసెసింగ్ ఖర్చుల్ని కవర్ చేసేందుకు ఈ రుసుము సాయపడుతుందని పేర్కొంది. ఇప్పటికే అనేక ఫిన్‌టెక్, క్విక్‌కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు ప్లాట్‌ఫామ్ ఫీజు వసూలుచేయడం ప్రారంభించాయి. ఇదే ట్రెండ్‌ను ఇతర సంస్థలూ అనుసరించే అవకాశం ఉందని, తమ ఆదాయాలు పెంచుకోవడానికి ఈ మొత్తాలు ఉపయోగపడతాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.



## ఇంటర్వ్యూ కోసం సత్య నాదెళ్లకు మెయిల్..
### 4 నిమిషాల్లోనే రిప్లయ్

ప్రముఖ టెక్ సంస్థల్లో పనిచేసే వ్యక్తులు, వ్యాపార దిగ్గజాలు ఈ మధ్య తరచూ యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో కనిపిస్తుండడం చూస్తునే ఉన్నాం. ఇక వీరిని షోకు రప్పించేందుకు యూట్యూబర్లు చాలానే శ్రమించాల్సి వస్తుంది. కానీ భారత సంతతికి చెందిన ఓ యూట్యూబర్ కేవలం నాలుగు నిమిషాల్లో టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల ను ఇంటర్వ్యూకు ఒప్పించాడు. చిన్న ఇ-మెయిల్ సాయంతో ఇది సాధించాడు. అమెరికాలో నివాసం ఉంటున్న భారత సంతతికి చెందిన యూట్యూబర్ ద్వారకేశ్ పటేల్.. ప్రముఖులు, టెక్ సంస్థ వ్యవస్థాపకులతో పాడ్‌కాస్ట్‌లు నిర్వహిస్తుంటాడు. తన ఛానల్‌కు సంబంధించిన న్యూస్‌లెటర్ సబ్‌స్క్రైబర్ లిస్ట్‌లో ఉన్న నాదెళ్లను షోకు ఆహ్వానించేందుకు నేరుగా ఇ- మెయిల్ పంపాడు. " హాయ్ సత్య, నా న్యూస్‌లెటర్ సబ్‌స్క్రైబర్ లిస్ట్‌లో మీరు ఉండడం గమనించా. నా షోలో పాల్గొనేందుకు మీరు ఆసక్తిగా ఉన్నారా" అంటూ చిన్న ఇ- మెయిల్‌ను పంపాడు. మార్క్ జుకర్‌బర్గ్, టోనీ బ్లెయిర్, ఇలియా సుట్స్‌కేవర్ వంటి ప్రముఖులు ఇప్పటికే తన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నట్లు అందులో వివరించారు. ఇ-మెయిల్‌ని పంపిన నాలుగు నిమిషాల్లోనే సత్య నాదెళ్ల నుంచి సమాధానం రావడంతో యూట్యూబర్ ఆశ్చర్యపోయాడు. ద్వారకేశ్ తన ఆనందాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నాడు. ఇ-మెయిల్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను నెటిజన్లతో షేర్ చేసుకున్నాడు. తాజాగా ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియోను యూట్యూబ్, 'ఎక్స్' వేదికగా ఉంచాడు. పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నాదెళ్ల మైక్రోసాఫ్ట్‌లో తన ప్రయాణం గురించి పంచుకున్నారు. గత 34 ఏళ్లుగా చాలా ఉత్సాహంగా కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అంశాల గురించి ఈ పాడ్‌కాస్ట్‌లో చర్చించారు. ఇదిలా ఉండగా.. ద్వారకేశ్ ఇ-మెయిల్‌కు నాదెళ్ల ప్రతిస్పందించడం నెటిజన్లను కట్టిపడేసింది. సత్య నాదెళ్ల నాయకత్వాన్ని ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు.




## ఉబర్ కీలక నిర్ణయం..
### ఆటో సేవలకు క్యాష్ పేమెంట్ మాత్రమే

క్యాబ్ అగ్రిగేటర్ సంస్థ ఉబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆటోలు బుక్ చేశాక ఇకపై క్యాష్ రూపంలో నేరుగా డ్రైవర్‌కే చెల్లింపులు చేయాలని పేర్కొంది. అంటే ఆటోరిక్షా డ్రైవర్‌కు, ప్రయాణికుడికి మధ్య జరిగే లావాదేవీల విషయంలో ఉబర్ ఏమాత్రం జోక్యం చేసుకోదు. 'సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్' విధానాన్ని అందిపుచ్చుకోవడంలో భాగంగా ఉబర్ ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త విధానాన్ని ఫిబ్రవరి 18 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఆటో రిక్షాల నుంచి ఇకపై కమీషన్ కూడా వసూలు చేయబోమని ఉబర్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఉబర్‌లో ఇకపై మీరు ఆటో బుక్ చేసినప్పుడు మీకు సమీపంలోని డ్రైవర్లతో అనుసంధానం చేస్తుంది. బుక్ అయ్యాక చెల్లింపులు నేరుగా ఆటో డ్రైవర్‌కి నగదు లేదా యూపీఐ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఉబర్ క్రెడిట్స్, ఉబర్‌కు సంబంధించిర ఇతర ప్రమోషనల్ ఆఫర్లేవీ ఈ రైడ్లకు వర్తించవు. ట్రిప్‌కు సంబందించి డ్రైవర్ల నుంచి ఎలాంటి ఛార్జీ కూడా వసూలు చేయబోమని ఉబర్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. క్యాన్సిలేషన్లకు సంబంధించి ఎలాంటి ఛార్జీలూ విధించబోమని ఉబర్ తెలిపింది. అంతేకాదు రైడ్ బుకింగ్ సమయంలో ఉబర్ ఫేర్‌ను సూచిస్తుంది. అలాగని అదే ఫైనల్ మొత్తం కాదు. డ్రైవర్, ప్రయాణికులు పరస్పర అవగాహనతో తుది మొత్తాన్ని నిర్ణయించుకోవాలి. ఇకపై ఆటో డ్రైవర్లు పూర్తిగా స్వతంత్రంగా వ్యవహరిస్తారు. ఉబర్ కేవలం రైడర్లకు కనెక్ట్ చేసే ఓ ప్లాట్‌ఫామ్‌లా మాత్రమే వ్యవహరిస్తుంది. ఓలా, ర్యాపిడో ఇప్పటికే కమీషన్ ఆధారంగా కాకుండా సాఫ్ట్‌వేర్‌ను సర్వీసుగా అందించడం ప్రారంభించాయి. అంటే ట్రిప్‌కు కమీషన్ కాకుండా.. ప్లాట్‌ఫామ్ వాడుకోవడానికి డ్రైవర్లు కొంత మొత్తం చెల్లించాల్సి ఉంటుంది.



## బ్యాంక్ షేర్లలో అమ్మకాలు..
### వరుసగా మూడో రోజూ నష్టాలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా అదే ఒరవడి కొనసాగించాయి. దీంతో వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిశాయి. అమెరికా అనుసరిస్తున్న టారిఫ్ పాలసీలు, దానివల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మన మార్కెట్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐటీసీ, మారుతీ సుజుకీ షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకు లాగాయి. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 75,672.84 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,939.18) నష్టాల్లో ప్రారంభమయ్యాయి. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,463.01 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 203.22 పాయింట్ల నష్టంతో 75,735.96 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.75 పాయింట్ల నష్టంతో 22,913.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.65గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతీ సుజుకీ, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐటీసీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, టాటా మోటార్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2971 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## భారత్‌లోకి టెస్లా ఎంట్రీ.. వయా బెర్లిన్ రూట్




అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించడం దాదాపు ఖరారైంది. ప్రపంచంలోని వివిధ దేశాల్లో కార్లు తయారుచేస్తున్న ఆ సంస్థ.. భారత్‌లో ప్లాంట్‌ను నెలకొల్పుతుందా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సిఉంది. తొలుత దిగుమతి చేసిన మోడళ్లను దేశీయంగా విక్రయించాలని ఆ కంపెనీ భావిస్తోంది. వీటిని పొరుగునున్న చైనా నుంచి కాకుండా జర్మనీ రాజధాని బెర్లిన్‌లోని తమ అతిపెద్ద గిగా ఫ్యాక్టరీ నుంచి దిగుమతి చేసే అవకాశం ఉంది. విద్యుత్ కార్ల దిగుమతికి సంబంధించి గతేడాది మార్చిలో భారత ప్రభుత్వం కొత్త ఈవీ పాలసీని తీసుకొచ్చింది. దీనికింద రూ.4,150 కోట్ల పెట్టుబడికి హామీ ఇచ్చి 15 శాతం సుంకంతో ఏటా 8 వేల వాహనాలను దిగుమతి చేసుకోవచ్చు. దేశీయంగా తయారీలో స్థానికంగా ముడిసరకు సమకూర్చుకోవాలన్న నిబంధన కూడా ఉంది. ఈ పాలసీని వినియోగించుకొని భారత్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని టెస్లా భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు నిన్న మొన్నటివరకు దేశీయంగా మస్క్ విద్యుత్ కార్ల తయారీ ప్లాంట్ నెలకొల్పకపోవచ్చన్న ఊహాగానాలు వినిపించాయి. కానీ, తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంపే స్వయంగా భారత్‌లో టెస్లా ప్లాంట్ ఏర్పాటు గురించి ప్రస్తావించడంతో అలాంటిదేమీ లేదని తేలింది. అమెరికాలో తయారైన కార్లకు లెఫ్ట్‌హ్యాండ్ డ్రైవింగ్ ఉంటుంది. మన దేశంలో రైట్ హ్యాండ్ డ్రైవింగ్ ఉంటుంది. పొరుగునున్న చైనాలో పెద్దఎత్తున రైట్ హ్యాండ్ డ్రైవింగ్ మోడళ్లను టెస్లా ఉత్పత్తి చేస్తోంది. అయితే, చైనాతో ఉన్న వివాదాల దృష్ట్యా డ్రాగన్ దేశం నుంచి దిగుమతుల విషయంలో టెస్లాకు భారత్ అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. దీంతో జర్మనీలోని బెర్లిన్ ఫ్యాక్టరీ నుంచి రైట్ హ్యాండ్ డ్రైవింగ్ కార్లను భారత్‌కు తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది. ఇక్కడ టెస్లా వై మోడళ్లు తయారవుతున్నాయి. వీటినే భారత్‌కు తేనున్నారు. మరోవైపు ప్లాంట్ ఏర్పాటు విషయంలో గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు ప్రధానంగా పోటీ పడుతున్నాయి. ఏపీ, తెలంగాణ కూడా ఈ రేసులో ఉన్నాయి.

## ఆ నిర్ణయం తీసుకున్నందుకు బాధ పడ్డా : బిల్ గేట్స్



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తన కాలేజీ జీవితం గురించి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీలో చదువు మానేయాలనే నిర్ణయం తీసుకున్నప్పు డు చాలా బాధపడినట్లు తెలిపారు. 'సోర్స్ కోడ్ - మై బిగినింగ్స్' పేరిట తాను తీసుకొచ్చిన పుస్తకంలో పలు ఆసక్తికర విషయాల్ని తాజాగా పాల్గొన్న ఓ కార్యక్రమంలో పంచుకున్నారు. కళాశాల రోజులు చాలా ఆహ్లాదకరంగా గడిచాయని ఆనాటి రోజులను గుర్తుకుతెచ్చుకున్నారు. "హార్వర్డ్‌లో బాగా ఎంజాయ్ చేశాను. మనస్తత్వశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, చరిత్రకు సంబంధించిన తరగతులను ఆస్వాదించే వాడిని. తెలివైన వాళ్లతో సమయం గడపడం నాకు నచ్చేది. ఆసక్తికరమైన విషయాలపై రాత్రిళ్లూ చర్చించేవాళ్లం" అని గేట్స్ అన్నారు. 1975లో సాఫ్ట్‌వేర్ కంపెనీ తొలి సీఈవోగా బాధ్యతలు చేపట్టేందుకు హార్వర్డ్ యూనివర్సిటీలో చదువు మానేయాల్సి వచ్చిందని బిల్‌గేట్స్ వెల్లడించారు. ఆ నిర్ణయం తీసుకోవడం చాలా బాధను కలిగించిందన్నారు. డిగ్రీ పూర్తి చేసేందుకు హార్వర్డ్‌కు తిరిగి వెళ్లాలనిపించిందన్నారు. అయితే వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొనేందుకు తాను, తన స్నేహితుడు అయిన పాల్‌అలెన్‌ను, కళాశాలను విడిచిపెట్టాల్సి వచ్చిందని గేట్స్ తెలిపారు. ఆ సమయంలో గేట్స్, అలెన్ ఇద్దరూ కంప్యూటర్ల కోసం ఒక సాఫ్ట్‌వేర్‌ను సృష్టించగలిగితే కొత్త పరిశ్రమలో ముందంజలో ఉండగలమని భావించారు. అలా రెండేళ్లు మైక్రోసాఫ్ట్‌ను నడుపుతూనే తన చదువును బ్యాలెన్స్ చేసేందుకు ప్రయత్నించారు. తన చదువు పూర్తి చేసేందుకు మరో స్నేహితుడు, మైక్రోసాఫ్ట్ ప్రోగ్రామర్ అయిన రిక్ వీలాండ్ సాయం తీసుకోవాలనుకున్నారు. కానీ అది కుదరలేదు. ఇక చివరకు చదువు మానేయాల్సి వచ్చిందని తెలిపారు. ఇదిలాఉంటే.. 'సోర్స్ కోడ్' పుస్తకాన్ని మూడు భాగాలుగా తీసుకొస్తున్నారు. వాల్యూమ్-1లో తన చిన్ననాటి సంగతులు, డ్రగ్స్‌తో ప్రయోగం లాంటి వివరాలను మాత్రమే గేట్స్ ప్రస్తావించారు. తన ఉద్యోగ జీవితం, మైక్రోసాఫ్ట్‌లో ప్రయాణం, మెలిందా గేట్స్‌తో వివాహం, దాతృత్వ కార్యక్రమా లకు దీనిలో చోటు కల్పించలేదు. భవిష్యత్‌లో విడుదల చేసే పుస్తకాల్లో వాటి గురించి వివరించే అవకాశముంది. 2000 సంవత్సరం వరకు మైక్రోసాఫ్ట్ సీఈఓగా గేట్స్ విధులు నిర్వర్తించారు. తన పదవీకాలంలో కంప్యూటర్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పుల్ని తీసుకొచ్చారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల్లో ఒకరిగా నిలిచారు.

## అమెరికా ప్రతీకార సుంకాల ప్రభావం భారత్‌పై తక్కువే




అమెరికా ప్రతీకార సుంకాల (రెసిప్రోకల్ టారిఫ్) ప్రభావం భారత్‌పై పరిమితంగానే ఉంటుందని అమెరికా క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. ప్రధానంగా దేశీయ గిరాకీపైనే భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి ఆధారపడి ఉండటమే ఇందుకు కారణమని పేర్కొంది. అమెరికాకు గణనీయ స్థాయిలో సేవలను భారత్ ఎగుమతి చేస్తోందని, వీటి జోలికి ట్రంప్ ప్రభుత్వం వెళ్లకపోవడం సానుకూలాంశమని వెల్లడించింది. తమ ఉత్పత్తులపై ఏ దేశం ఎంత టారిఫ్ విధిస్తే, తమ దేశంలోకి వచ్చే ఆ తరహా ఉత్పత్తులపై అంతే సుంకం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటిస్తున్న సంగతి విదితమే. అమెరికాతో వాణిజ్య మిగులు అధికంగా కలిగి ఉన్న వియత్నాం, దక్షిణ కొరియా, తైవాన్ లాంటి దేశాలపై ప్రతీకార సుంకాల ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఎస్‌అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ ఆర్థికవేత్త (ఆసియా పసిఫిక్) విస్తృత్ రాణా తెలిపారు. భారత్ మాదిరే జపాన్ కూడా స్థానిక గిరాకీ, సేవల ఎగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉండటం వల్ల ఈ రెండు దేశాలపై ప్రతీకార సుంకాల ప్రభావం పరిమితంగా ఉంటుందని పేర్కొన్నారు. 'ఆర్థిక వ్యవస్థ వృద్ధి కోసం వస్తువుల ఎగుమతులపై మరీ ఎక్కువగా భారత్ ఆధారపడి లేదు. అందువల్ల అమెరికా టారిఫ్‌ల ప్రభావం తక్కువగానే ఉండొచ్చ'ని రాణా అభిప్రాయపడ్డారు.

ఈ రంగాలకు ముప్పు..: భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువులకు సంబంధించి ఆభరణాలు, ఔషధాలు, వస్త్రాలు, రసాయనాల రంగాలపై అమెరికా ప్రతీకార సుంకాలను విధించాల్సి ఉంటుంది. అయితే ఔషధాలపై టారిఫ్‌ను అమెరికా పెంచకపోవచ్చని ఎస్ అండ్ పీ గ్లోబర్ రేటింగ్స్ డైరెక్టర్ (ఆసియా- పసిఫిక్) ఈఫార్న్ ఫ్యూయా తెలిపారు. 'సాధారణంగా భారత్ నుంచి జనరిక్ ఔషధాలే అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. వీటిపై టారిఫ్ పెంచితే అమెరికాలోనే ఆరోగ్య సంరక్షణ వ్యయాలు పెరుగుతాయ'ని ఫ్యూయా వివరించారు. వస్త్రాలు, కొంత మేర రసాయనాలపై టారిఫ్ పెంపు అవకాశాలున్నాయని వివరించారు. రాబోయే రెండేళ్లలో భారత జీడీపీ వృద్ధి 6.7-6.8 శాతంగా నమోదవ్వొచ్చని ఫ్యూయా అంచనా వేశారు. ఇతర వర్ధమాన దేశాలతో పోలిస్తే ఇది అధికమేనని తెలిపారు. ఆదాయపు పన్ను కోత ప్రభావంతో దేశీయంగా గిరాకీ పెరగడం, భారత ఆర్థిక వ్యవస్థకు కలిసి వస్తుందని.. ప్రస్తుతం భారత జీడీపీ వృద్ధి మరింత 'స్థిరత్వ స్థానానికి' వస్తోందని వివరించారు. ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరాలకు నిర్దేశించుకున్న ద్రవ్యలోటు లక్ష్యాలను (4.8%బీ 4.4%) భారత్ సాధిస్తుందనీ ఎస్‌అండ్‌పీ ఆశాభావం వ్యక్తం చేసింది.

## పాలసీ జారీ చేశాకే ప్రీమియం వసూలు
### బీమా సంస్థలకు ఐఆర్‌డీఏఐ ఆదేశం
### మార్చి 1 నుంచి అమల్లోకి

జీవిత, ఆరోగ్య బీమా పాలసీలు జారీ చేశాకే పాలసీదారుల ఖాతా నుంచి బీమా ప్రీమియాన్ని వసూలు (డెబిట్) చేయాలని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) బీమా సంస్థలను ఆదేశించింది. ప్రీమియం చెల్లించేందుకు పాలసీదారులు తమ బ్యాంకు ఖాతాల్లో నిర్ణీత మొత్తాన్ని నిలిపివేసుకునే (బీమా-అస్బా) సౌకర్యాన్ని అందించాలని సూచించింది. ఫలితంగా పాలసీ జారీ చేశాక మాత్రమే, ప్రీమియం మొత్తం మన ఖాతాలో నుంచి వెళ్తుందన్నమాట. దీనికోసం యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)లో ఓటీఎం (వన్ టైం మాండేట్)ను ఉపయోగించి, బీమా-అస్బా (బీమా అప్లికేషన్ సపోర్టెడ్ బై బ్లాక్డ్ అమౌంట్) వెసులుబాటుతో వినియోగదారుల ఖాతాలో డబ్బును ప్రీమియం మొత్తం మేరకు నిలిపివేసేందుకు వీలవుతుంది. బీమా ప్రతిపాదనను అంగీకరిస్తున్నట్లు బీమా సంస్థ పాలసీదారుడికి తెలిపాకే, ఆ ప్రీమియం ఖాతాలో నుంచి బదిలీ అవుతుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) నిర్దేశించిన పరిమితి మేరకు, బీమా సంస్థలు ఈ వెసులుబాటును వినియోగించుకోవచ్చని నియంత్రణ సంస్థ వెల్లడించింది. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల కోసం బీమా సంస్థలు తప్పనిసరిగా బీమా-అస్బా సౌకర్యాన్ని అందించాలని పేర్కొంది. వచ్చే నెల 1 నుంచి ఈ వెసులుబాటును ప్రారంభించాలని సూచించింది. బీమా సంస్థలు పలు బ్యాంకులతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలని తెలిపింది. ప్రస్తుతానికి ఈ సౌకర్యం వ్యక్తిగత పాలసీదారులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్టాక్ మార్కెట్లో ఐపీఓలకు దరఖాస్తు చేసే రిటైల్ మదుపరులకు అస్బా సౌకర్యం సుపరిచితమే.




## ఎస్‌బీఐ బాటలోనే పీఎన్‌బీ..
### రుణాలపై వడ్డీ రేట్లు తగ్గింపు

దాదాపు ఐదేళ్ల తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును తగ్గించింది. దానికి అనుగుణంగా ఇప్పుడు బ్యాంకులు కూడా రుణ రేట్లను సవరిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీరేట్లను తగ్గించగా.. ఇప్పుడు మరో ప్రభుత్వ బ్యాంకు పీఎన్‌బీ కూడా అదే నిర్ణయం తీసుకుంది. రిటైల్ రుణాలపై 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ గురువారం ప్రకటించింది. కొత్త వడ్డీ రేట్లు ఫిబ్రవరి 10 నుంచే అమల్లోకి తీసుకొచ్చినట్లు బ్యాంకు తాజా ప్రకటనలో వెల్లడించింది. గృహ రుణాలతో పాటు, కారు, ఎడ్యుకేషన్, పర్సనల్ లోన్లపై ఈ తగ్గింపు వర్తించనుంది. తాజా సవరణతో పీఎన్‌బీలో గృహ రుణాల ప్రారంభ రేటు 8.15శాతానికి దిగొచ్చింది. దీంతో రూ.లక్ష రుణానికి ఈఎంఐ రూ.744గా ఉంటుందని బ్యాంకు తెలిపింది. ఇక, ఆటోమొబైల్ రుణాలపై వడ్డీ రేటు 8.50 శాతం నుంచి ప్రారంభం కానుంది. విద్యా రుణాలపై కనిష్ఠ వడ్డీని 7.85 శాతానికి తగ్గించినట్లు పీఎన్‌బీ తెలిపింది. అటు వ్యక్తిగత రుణాలపై సవరించిన వడ్డీ రేటు 11.25శాతంగా ఉన్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 7న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 6.50 శాతం నుంచి 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. దీంతో పలు బ్యాంకులు కూడా తమ రుణాలపై వడ్డీ రేట్లను సవరిస్తున్నాయి. గతవారం ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ ఆధారిత లెండింగ్ రేట్, రెపో లింక్డ్ లెండింగ్ రేట్లను ఎస్‌బీఐ 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది.




## గ్రిన్‌టెక్‌ను కొనుగోలు చేసిన యూమా ఎనర్జీ

యూమా ఎనర్జీ..తన బ్యాటరీ-యాజ్-సర్వీస్ ఎకోసిస్టమ్‌ను మెరుగుపరచడానికి చెన్నైకి చెందిన శక్తి నిల్వ పరిష్కార స్టార్టప్ 'గ్రిన్‌టెక్ మోటార్స్ అండ్ సర్వీసెస్'ను కొనుగోలు చేసినట్లు గురువారం ప్రకటించింది. ఈ వ్యూహాత్మక కొనుగోలు గ్రిన్‌టెక్‌కు సంబంధించిన బ్యాటరీ సాంకేతిక నైపుణ్యాన్ని ఏకీకృతం చేయడానికి యూమా ఎనర్జీకి వీలు కల్పిస్తుంది. యూమా ఎనర్జీ..దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ మార్కెట్‌లో మంచి స్థానంలో ఉంది. బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, అధునాతన, తయారీలో మా అంతర్గత నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా ఈ కొనుగోలు వ్యూహాత్మక అడుగు అని యూమా ఎనర్జీ ఎండీ, ముత్తు సుబ్రమణియన్ అన్నారు. యూమా గత నెలలో భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో గ్రిన్‌టెక్‌తో కలిసి అభివృద్ధి చేసిన అధునాతన బ్యాటరీని ఆవిష్కరించింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం
10 మార్చి
2025







# భారత్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ

- రసవత్తర ఫైనల్లో కివీస్‌పై విజయం
- చెలరేగిన రోహిత్.. రాణించిన శ్రేయస్

**దుబాయ్ :** టీమ్‌ఇండియా 12 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ చేజిక్కించుకుంది. ఆదివారం ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌పై గెలిచింది. భారత స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (2/40), వరుణ్ చక్రవర్తి (2/45), జడేజా (1/30), అక్షర్ (0/29) కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మొదట న్యూజిలాండ్ 251/7కే పరిమితమైంది. మిచెల్ (63బీ 101 బంతుల్లో 3ఐ4), బ్రాస్‌వెల్ (53 నాటౌట్‌బీ 40 బంతుల్లో 3ఐ4, 2ఐ6) కీలక ఇన్నింగ్స్ ఆడారు. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ (76బీ 83 బంతుల్లో 7ఐ4, 3ఐ6) చెలరేగడంతో లక్ష్యాన్ని భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. శ్రేయస్ అయ్యర్ (48బీ 62 బంతుల్లో 2ఐ4, 2ఐ6), కేఎల్ రాహుల్ (34 నాటౌట్‌బీ 33 బంతుల్లో 1ఐ4, 1ఐ6), అక్షర్ పటేల్ (29బీ 40 బంతుల్లో 1ఐ4, 1ఐ6) ఒత్తిడిలో విలువైన ఇన్నింగ్స్‌లతో భారత్‌ను గట్టెక్కించారు. రోహిత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. రచిన్ 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డును గెలుచుకున్నాడు.

### రోహిత్ దంచేసినా..:

భారత్ ఛేదన మొదలైన తీరు చూశాక గెలుపు కోసం 49వ ఓవర్ దాకా ఆగాల్సి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. కివీస్ బ్యాటర్లను మన స్పిన్నర్లు కట్టడి చేసిన అదే పిచ్‌పై రోహిత్ చెలరేగిపోయాడు. మరోవైపు గిల్ (31) అండగా నిలవగా.. ధనాధన్ బ్యాటింగ్‌తో అలరించాడు. 18.3 ఓవర్లలో స్కోరు 105/0. భారత్ అలవోకగా పని పూర్తి చేసేలా కనిపించింది. కానీ ఒక్కసారిగా ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. ఫిలిప్స్ అందుకున్న ఓ అద్భుతమైన క్యాచ్‌కు గిల్ ఔట్ కావడంతో మ్యాచ్ అనూహ్యంగా మలుపు తిరిగింది. స్పిన్‌తో కివీస్ పట్టుబిగించింది. కోహ్లి (1) కూడా వెంటనే నిష్క్రమించడంతో భారత్‌పై ఒత్తిడి పెరిగిపోయింది. పరుగుల రాక కష్టం కాగా.. రచిన్ బౌలింగ్‌లో ముందుకొచ్చి భారీ షాట్ ఆడబోయిన రోహిత్ స్టంపౌట్ కావడంతో టీమ్‌ఇండియాకు ఛేదన మరింత కష్టంగా మారింది. 27వ ఓవర్లో భారత్ 122/3. అలాంటి స్థితిలో ఓ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో భారత్‌ను ఆదుకున్న శ్రేయస్.. కివీస్ స్పిన్ పరీక్షకు నిలుస్తూ అక్షర్‌తో కలిసి జట్టును నడిపించాడు. ఈ ఇద్దరి భాగస్వామ్యం జట్టును కుదుటపరిస్తే.. కొద్ది తేడాలో ఈ ఇద్దరూ ఔటయ్యాక రాహుల్, హార్దిక్‌ల భాగస్వామ్యం జట్టును విజయపథంలో నడిపించింది.

### ఒత్తిడిలో నిలిచారిలా..:

ఛేదనలో మొనగాడు కోహ్లి, జోరు మీదున్న రోహిత్ కొద్ది తేడాలో వెనుదిరగగా.. ఉత్సాహం పెరిగిన కివీస్ స్పిన్నర్లు కట్టుదిట్టమైన బంతులతో ఉచ్చు బిగించారు. బౌండరీలు కొట్టడం సరికదా.. సింగిల్స్ తీయడమే కష్టమైంది. కివీస్ కచ్చితంగా తనకు మంచి అవకాశాలున్నాయని నమ్మిన దశ అది. ఆ స్థితిలో శ్రేయస్ కూడా గట్టి పరీక్షను ఎదుర్కొన్నాడు. కాస్త తడబడ్డాడు. అయినా నిలదొక్కుకున్నాడు. అంత ఒత్తిడిలోనూ తనవైన షాట్లు ఆడడానికి వెనుకాడలేదు. మరోవైపు అతడికి అక్షర్ మంచి సహకారాన్నిచ్చాడు. పరుగుల వేగం మాత్రం తక్కువే. 38 ఓవర్లలో 183/3తో జట్టు కోలుకుంది. అయినా సాధించాల్సిన రన్‌రేట్ క్రమంగా పెరుగుతూ వచ్చింది. తర్వాతి ఓవర్లో (శాంట్నర్) శ్రేయస్ ఔట్ కావడంతో ఉత్కంఠ పెరిగింది. 42వ ఓవర్లో జట్టు స్కోరు 203 వద్ద అక్షర్ కూడా నిష్క్రమించడంతో మ్యాచ్ మరింత ఆసక్తికరంగా మారింది. కివీస్ బౌలర్లు తీవ్రంగా ఒత్తిడి తెస్తున్న వేళ అభిమానుల్లో ఆందోళన. కానీ చివరి 8 ఓవర్లలో 49 పరుగులు చేయాల్సిన స్థితిలో.. ఒత్తిడిని తట్టుకుంటూ రాహుల్, హార్దిక్ (18బీ 18 బంతుల్లో 1ఐ4, 1ఐ6) అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. సెమీస్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడిన రాహుల్.. జట్టుకు అవసరమైన స్థితిలో మరోసారి అదరగొట్టాడు. ఏమాత్రం తడబాటు లేకుండా బ్యాటింగ్ చేశాడు. రాహుల్ ఫోర్.. హార్దిక్ సిక్స్, ఫోర్ జట్టుపై ఒత్తిడిని తగ్గించాయి. చివరి రెండు ఓవర్లలో 12 పరుగులు చేయాల్సిన పరిస్థితి. జేమీసన్ బౌలింగ్‌లో హార్దిక్ ఔట్ కావడంతో ఉత్కంఠ రేగినా భారత్‌కు కంగారు పడాల్సిన అవసరం లేకపోయింది. ఆఖర్లో ఎలాంటి నాటకీయతకు అవకాశం లేకుండా జడేజాతో కలిసి రాహుల్.. జట్టును విజయపథంలో నడిపించాడు. 49వ ఓవర్ ఆఖరి బంతికి జడేజా (9 నాటౌట్) ఫోర్ కొట్టడంతో భారత్ లక్ష్యాన్ని అందుకుంది.

### కివీస్‌కు స్పిన్ వల:

ఊహించినట్లే భారత స్పిన్ చతుష్టయం న్యూజిలాండ్‌కు ఉచ్చుబిగించింది. పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ బ్యాటర్లకు కళ్లెం వేసింది. నిజానికి టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్.. ఇన్నింగ్స్‌ను బాగానే ఆరంభించింది. 7.4 ఓవర్లలో స్కోరు 57/0. ఓపెనర్ రచిన్ (37బీ 29 బంతుల్లో 4ఐ4, 1ఐ6) ధాటిగా బ్యాటింగ్ చేశాడు. ఎనిమిదో ఓవర్లో యంగ్ (15)ను ఔట్ చేయడం ద్వారా వరుణ్.. కివీస్ పతనాన్ని ఆరంభించాడు. ఆ జట్టును గట్టి దెబ్బతీసింది మాత్రం కుల్‌దీపే. భారత్ ప్రమాదకరంగా భావించిన రచిన్, కేన్ విలియమ్సన్ (11)లను అతడు తన వరుస ఓవర్లలో వెనక్కి పంపాడు. ఆ దశలో మిచెల్ పట్టుదలతో క్రీజులో పాతుకుపోయాడు. అక్షర్, కుల్‌దీప్, వరుణ్, జడేజా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగులు చేయడం చాలా కష్టమైనా.. అతడు విలువైన భాగస్వామ్యాలతో జట్టును ఆదుకున్నాడు. లేథమ్ (14)తో నాలుగో వికెట్‌కు 33, ఫిలిప్స్ (34)తో అయిదో వికెట్‌కు 57, బ్రాస్‌వెల్‌తో ఆరో వికెట్‌కు 46 పరుగులు జోడించి 46వ ఓవర్లో మిచెల్ నిష్క్రమించాడు. బ్రాస్‌వెల్ దూకుడుతో ఆఖరి 5 ఓవర్లలో కివీస్ 50 పరుగులు రాబట్టింది.



## రిటైర్‌మెంట్‌పై ప్రచారం.. రోహిత్ శర్మ సమాధానం ఇదీ..



న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఆ జట్టుపై 4 వికెట్ల తేడాతో విజయం సాధించి మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఇక ఫైనల్ మ్యాచ్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ (76: 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగి ఆడాడు. దీంతో రోహిత్‌కు ప్లేయర్ ఆఫ్ ది అవార్డు వచ్చింది. మ్యాచ్ అనంతరం రోహిత్ శర్మ మాట్లాడాడు. "కప్పు గెలవడం ఆనందంగా ఉంది. టోర్నీ ఆసాంతం చాలా బాగా ఆడాం. ఇలాంటి ప్రదర్శనతో విజేతగా నిలవడం గొప్పగా ఉంది. మనం వైవిధ్యంగా ఆడాలనుకుంటున్నప్పుడు జట్టు మద్దతు అవసరం. నాకు జట్టు అండగా నిలిచింది. ఇదే విషయంపై 2023 ప్రపంచకప్ సమయంలో రాహల్ ద్రవిడ్‌తో, ఇప్పుడు గౌతమ్ భాయ్‌తో మాట్లాడాను. ఇలానే ఉండాలని నేను కోరుకున్నాను. ఇన్నాళ్లు నేను విభిన్న శైలిలోనే ఆడాను. ఇప్పుడు మేము ఈ విజయంతో ఫలితం చూశాము. ఇలాంటి పిచ్ మీద ఆడేప్పుడు పరిస్థితులను అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. తొలి ఆరు ఓవర్ల పాటు ఎలా ఆడాలో పూర్తి స్పష్టతతో ఉన్నాను. ఒకవేళ నేను ఔటైనా మా ప్రణాళిక అమలు చేయాలనుకున్నాము. ఎనిమిదో స్థానం (జడేజా) వరకు బ్యాటర్లు ఉండడం సైతం స్వేచ్ఛగా ఆడడంలో మాలో విశ్వాసం నింపింది" అని రోహిత్ అన్నాడు. ఇక ఈ ట్రోఫీ అనంతరం రోహిత్ శర్మ వన్డేల నుంచి రిటైర్ అవుతాడని వచ్చిన ఊహాగానాలకు చెక్ పడింది. భవిష్యత్తు ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు రోహిత్ నవ్వుతూ తనకు ఇప్పుడే ఎలాంటి ప్లాన్‌లు లేవని సమాధానమిచ్చాడు. తన రిటైర్‌మెంట్ గురించి ఎలాంటి ప్రచారం చేయొద్దని, వన్డే ఫార్మాట్ నుంచి ఇప్పుడే తాను రిటైర్ కావట్లేదని పేర్కొన్నాడు.

## ఎంతో ఆనందంగా ఉంది: విరాట్ కోహ్లీ



దుబాయ్: మూడో సారి ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్ అవతరించింది. ఉత్కంఠగా సాగిన పోరులో టీమ్ ఇండియా 4 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేయగా.. అనంతరం బ్యాటింగ్ చేసిన భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ రోహిత్ శర్మ (76) అర్ధశతకంతో చెలరేగగా, శ్రేయస్ అయ్యర్ (48), కేఎల్ రాహుల్ (34లి), శుభ్‌మన్ గిల్ (31), అక్షర్ పటేల్ (29) రాణించారు. భారత్ విజయం సాధించడం పట్ల విరాట్ కోహ్లీ ఆనందం వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం విరాట్ కోహ్లీ మాట్లాడాడు. ఫైనల్లో టీమ్ ఇండియా విజయం సాధించడం పట్ల విరాట్ ఆనందరంలో మునిగితేలుతున్నాడు. "ఇది అద్భుత విజయం. కఠినమైన ఆస్ట్రేలియా పర్యటన తర్వాత మళ్లీ పుంజుకోవాలని నిర్ణయించుకున్నాం. ఏదైనా పెద్ద టోర్నీ గెలవాలనుకున్నాం. ఈ సమయంలో ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం నిజంగా అద్భుతం. జూనియర్ ఆటగాళ్లలో అద్భుతమైన ప్రతిభ ఉంది. వారు జట్టును సరైన దిశలోనే ముందుకు తీసుకెళుతున్నారు. సీనియర్లుగా వారికి సహాయం చేయడం సంతోషంగా ఉంది. మా అనుభవాన్ని వారితో పంచుకుంటున్నాం. అయితే వారు తమదైన శైలిలో ఆడుతున్నారు. అదే భారత జట్టును బలంగా తయారు చేస్తోంది. ఈ టోర్నీలో జట్టు సభ్యులందరూ అద్భుత ప్రదర్శన చేశారు. మంచి జట్టులో భాగమైనందుకు సంతోషంగా ఉంది. ప్రాక్టీస్ సెషన్‌లో ఎంతో శ్రమించాము. విజేతగా నిలిచినందుకు ఎంతో ఆనందంగా ఉంది" అని కోహ్లీ అన్నాడు.



## ‘ఓ బేబీ’ తర్వాత మళ్లీ

నటి సమంత.. దర్శకురాలు నందిని రెడ్డి కాంబోలో ఓ సినిమా రూపొందనుంది. ఈ విషయాన్ని నందిని స్వయంగా వెల్లడించారు. ఆమె ఇటీవల బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ‘సినిమాలో మహిళలు’ అనే అంశంపై చర్చిస్తూ.. పరిశ్రమలోని నటులు, నటీమణులు మధ్య ఉన్న వేతన వ్యత్యాసాలపై స్పందించారు. తమ సినిమాలకు మంచి నిర్మాతలు దొరకాలంటే స్త్రీలు పురుషుల కంటే రెండింతలు తమని తాము నిరూపించుకోవాలని.. ఒక పురుష దర్శకుడు 4ఏళ్లలో సాధించగలిగేది సాధించడానికి ఓ మహిళా దర్శకురాలికి 8ఏళ్లు పడుతోందని.. ఇందులో వేతన వ్యతాసం కూడా ఉందని తెలిపింది. ప్రస్తుతం సమంత తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో నిర్మిస్తున్న తొలి సినిమా ‘మా ఇంటి బంగారం’లో పని చేసిన వారందరికీ లింగ భేదం లేకుండా సమానంగా వేతనాలు ఇచ్చారని.. ఈ విషయాన్ని సామ్ స్వయంగా తనతో పంచుకుందని వెల్లడించింది. ఈ సందర్భంగానే త్వరలో తన తదుపరి చిత్రం కోసం సామ్‌తో చేతులు కలుపుతున్నాని నందిని ప్రకటించారు. అయితే ఇదెప్పుడు మొదలవుతుందన్నది స్పష్టత ఇవ్వలేదు.సమంత.. నందిని కాంబోలో ఇప్పటికే ‘జబర్దస్త్’, ‘ఓ బేబీ’ చిత్రాలొచ్చిన సంగతి తెలిసిందే.



## మాళవిక శర్మ బోల్డ్ లుక్స్.. లెగ్స్ అందాలతో స్టన్నింగ్

టాలీవుడ్‌లో గ్లామరస్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న మాళవిక శర్మ తన ఫొటో షూట్స్ తో కుర్రకారును గట్టిగానే ఆకట్టుకుంటుంది. సినిమాల్లో అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియా ద్వారా తన ప్రత్యేకమైన స్టైల్‌ను చూపిస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటోంది. ఇటీవలే ఈ భామ ఓ బోల్డ్ ఫోటోషూట్‌లో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. బ్లాక్ అండ్ వైట్ టోన్‌లో తీసిన ఈ ఫోటో ఆమె స్టన్నింగ్ లుక్స్‌తో వైరల్ అవుతోంది. మూడ్ ఫోటోగ్రఫీకి కొత్త దారులు వేసేలా మాళవిక చూపిన ఎక్స్‌ప్రెషన్స్ అభిమానులను మంత్రముగ్ధులను చేశాయి. ‘నేల టికెట్’ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన మాళవిక శర్మ, ఆ తర్వాత ‘రెడ్’ చిత్రంతో సక్సెస్ అందుకుంది. కానీ, అనంతరం ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో తమిళ సినిమాలకు వెళ్ళిపోయింది. ఇటీవల ‘కాఫీ విత్ కాదల్’, ‘భీమా’, ‘హరోం హర’ వంటి చిత్రాల్లో నటించినా, అవి పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి.



## రాబిన్‌హుడ్’తో కేతికా శర్మ ఆటపాట

‘రొమాంటిక్’ ‘రంగ రంగ వైభవంగా’ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది కేతికా శర్మ. తెలుగులో ఈ భామ మంచి బ్రేక్‌కోసం ఎదురుచూస్తున్నది. తాజాగా ఈ సొగసరి నితిన్ ‘రాబిన్‌హుడ్’ చిత్రంలో ఓ ప్రత్యేక గీతంలో నర్తించనుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని మూడో గీతాన్ని ఈ నెల 10న రిలీజ్ చేయబోతున్నారు. ఈ పాటలో కేతికా శర్మ అల్ట్రా గ్లామరస్ అవతార్‌లో కనిపిస్తుందని, జీవీ ప్రకాష్ కుమార్ బాణీ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ‘రాబిన్‌హుడ్’ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన లభిస్తున్నదని, మ్యూజికల్‌గా ఈ సినిమా అందరిని అలరిస్తుందని చిత్రబృందం పేర్కొంది. శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన-దర్శకత్వం: వెంకీ కుడుముల.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986